క్లుప్తంగా

విద్యార్థినుల పోటీలకు స్పందన



నెహ్రూనగర్: అంతర్జాతీయ బాలికా దినోత్స వాన్ని పురస్కరించుకుని వెంగళరావునగర్‌లోని గుంటూరు నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాలలో సహృదయ సేవా సంస్థ ఆధ్వర్యం లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాల హెచ్‌ఎం రమేష్ మాట్లాడుతూ విద్యా ర్థులు తమ హక్కులను గురించి తెలుసుకోవా ల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి సంస్థ డైరెక్టర్ సుద్దపల్లి రవీంద్ర సర్టిఫికెట్లు, బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు జ్యోతి, సరస్వతి, సునీత, నిర్మల, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మాదిగల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

నెహ్రూనగర్: ఎస్సీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేపట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయా త్రను జయప్రదం చేయాలని స్వర్ణాంధ్ర ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబుమా దిగ కోరారు. కాకాని రోడ్డులోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 7న తెలం గాణ రాష్ట్ర అలంపూర్‌లో మంద కృష్ణ మాదిగ పాదయాత్ర చేపట్టారని తెలిపారు. హైదరా బాద్‌లో నవంబర్ 7న జరగనున్న సమావేశానికి మాదిగలంతా తరలిరావాలని ఆయన పిలు పునిచ్చారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



గుంటూరు రూరల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కళ్లం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీ సాయిబా బా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్‌బీ రెడ్డి, డి.శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ పీఎల్ మాధవరావు, పీడీ పున్నారెడ్డి తదితరులున్నారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

గుంటూరు రూరల్: పురుగుల మందు తాగిన వ్యక్తి జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెం దిన ఘటన బుధవారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం కొరిటెపాడుకు చెం దిన రామనాథం శివప్రసాద్(36) ప్రైవేట్ బ్యాంక్ లలో లోన్లు ఇప్పిస్తూ ఉంటాడు. లోన్లు ఇప్పిం చిన వారిలో కొందరికి అతనే ష్యూరిటీ ఉంటాడు. ఈ క్రమంలో లోన్లు తీసుకున్న వాళ్ళు కొందరు చెల్లించకపోవటంతో ఇతనే చెల్లించాల్సి రావటం తో మనస్తాపానికి గురయ్యాడు. ఈ నెల 9వ తేదీన జేకేసీ కళాశాల రోడ్డులో పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి గురయ్యాడు. గమనించిన స్థానికులు నల్లపాడు పోలీసులకు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలిం చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధ వారం మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కేవైసీ అప్‌డేట్ పేరిట మోసం

పట్నంబజారు: కేవైసీ అప్‌డేట్ పేరిట బురిడీ కొట్టించి ఖాతా నుంచి అక్రమంగా నగదు డ్రా చేసిన ఘటనపై లాలాపేట పోలీసులు కేసు నమోదు చేశారు. సంపత్‌నగర్‌కు చెందిన షేక్ ఆలిహుస్సేన్‌కు యాక్సెస్ బ్యాంకులో రెండు అకౌంట్లు ఉన్నాయి. ఈనెల 5న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను బ్యాంకు మేనే జర్‌నని, కేవైసీకి సంబంధించి అప్‌డేట్ చేయాలని నమ్మబలికే ప్రయత్నం చేశాడు. దీం తో అలి హుస్సేన్ తాను బ్యాంకుకు వచ్చి అప్ డేట్ చేయించుకుంటానని చెప్పిన క్రమంలో ఫోన్ పెట్టేసిన తరువాత కొద్దిసేపటి తరువాత అదే వ్యక్తి ఫోన్ చేసి అకౌంట్ హ్యాక్‌కు గురైం దంటూ నమ్మబలికాడు. ఓటీపీ చెప్పకపోతే నగదు పోతుందని భయపెట్టాడు. దీంతో సెల్ ఫోన్‌కు వచ్చిన ఓటీపీ చెప్పగా, అకౌంట్‌లోని రూ. 3 లక్షలు నగదు విత్‌డ్రా అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉర్దూ పాఠశాల తనిఖీ

పొన్నూరు: మన్నవలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ. ఖాసిం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఫ్.ఏ2 పరీక్ష పత్రాలు, విద్యార్థుల ప్రగతి పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలోఉపాధ్యా యులు నసీమా బేగం, రిజ్వానా సుల్తానా పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో తూర్పు నియోజకవర్గం

వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా



శంకుస్థాపన చేస్తున్న నూరి ఫాతిమా

నెహ్రూనగర్: అభివృద్ధి పథంలో తూర్పు నియోజ కవర్గం దూసుకువెళ్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా పేర్కొన్నారు. తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా ఆదేశాల మేరకు 5వ వార్డు ప్రకాష్ నగ ర్‌లో రూ. 20లక్షల వ్యయంతో వాటర్ పైపులైన్, 15వ వార్డు జుస్ సైదానగర్‌లో రూ. 37లక్షల వ్యయంతో సైడ్ డ్రైన్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి అంటే జగన్, జగన్ అంటే అభివృద్ధి అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఇబ్బందులు గురి చేస్తున్నా, అభి వృద్ధే ధ్యేయంగా ముందుకు అడుగులు వేస్తున్న సంక్షేమ సారథి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యాట్ల రవి, రామన బోయిన అజయ్, ఏఈ సునీల్ పాల్గొన్నారు.

చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

కడుపు నుంచి జుట్టు ఉండల తొలగింపు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బాలినేని సాయికృష్ణ, డాక్టర్ రాయపాటి సాయికృష్ణ

గుంటూరు మెడికల్: తీవ్ర జ్వరంతో నెల రోజులుగా బాధపడుతున్న 12 ఏళ్ల బాలికకు అరు దైన శస్త్రచికిత్స చేసి సమస్య నుంచి విముక్తి కల్పిం చామని గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ బాలినేని సాయి కృష్ణ, లాప్రోస్కోపీ సర్జన్ రాయపాటి సాయికృష్ణ తెలిపారు. స్థానిక రామిరెడ్డితోటలోని శ్రీ ప్రతిమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం జరి గిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. తుళ్లూరు మండలం నెక్కల్లుకు చెందిన 12 ఏళ్ల బాలిక గత నెలలో జ్వరంతో బాధపడుతూ, తరుచూ పొట్టలో నొప్పిగా ఉండటంతో పలు హాస్పిటల్స్‌లో చికిత్స చేయించారని తెలిపారు. అయినప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో గతనెల 28న తమ హాస్పిటల్‌కు వచ్చినట్లు వెల్లడించారు. వైద్య పరీక్షలు చేసి లక్షల్లో ఒకరిద్దరికి వచ్చే అరుదైన ట్రికోబజార్ (జుట్టు తినే వ్యాధి)గా గుర్తించామని చెప్పారు. బాలికకు గతనెల 29 ఆపరేషన్ చేసి కడు పులో రెండు క్రికెట్ బంతుల పరిమాణంలో జుట్టు ఉండల్ని తొలగించామని వివరించారు. వెంట్రుకలు తినడం వల్ల జీర్ణక్రియ వ్యవస్థ దెబ్బతినడం, ఆకలి మందగించడం, ఎంత తిన్నా అరగక పోవడం లక్ష ణాలు ఉంటాయని తెలిపారు. బాలికకు ఇన్‌ఫెక్షన్ సోకి కడుపులో నొప్పి, జ్వరం తగ్గక పోవడం లాంటి లక్షణాలు వచ్చాయని చెప్పారు. ఆపరేషన్ తరువాత బాలిక ఆరోగ్యంగా ఉండి ఆహారం తీసుకుంటు న్నట్లు డాక్టర్ బాలినేని సాయికృష్ణ, లాప్రోస్కోపీ సర్జన్ రాయపాటి సాయికృష్ణ వెల్లడించారు.

విద్యతోనే ఉన్నత శిఖరాల అధిరోహణ



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో, సచివాలయ సెక్రటరీలు

నెహ్రూనగర్: విద్యతోనే ఉన్నత శిఖరాల్ని అధిరోహిం చవచ్చని, పాఠశాలకు ప్రతి ఒక్క విద్యార్థి వెళ్లి బాగా చదువుకోవాలని తూర్పు ఎంఈవో వి.వెంకటేశ్వ రరావు, ఏపీఓఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ కె. నాగేశ్వరరావు తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 157, 158, 159 వార్డు సచివాలయాల పరిధిలో స్కూలుకు వెళ్లని పిల్లలు, మధ్యలో మానేసిన పిల్లల్ని గుర్తించి వారి వివరాల్ని సేకరించారు. తిరిగి వారిని చేర్పించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలి పారు. నాడు- నేడు, ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ వంటి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్కూళ్లకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రటరీలు పర్వీన్, ప్రకాష్, మధు, కిరణ్ పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న విష్ణువర్ధన్, కృష్ణవేణి, ప్రసాదరావు

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులోని పాఠశాలలో బుధ వారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. గత నెల 28న బీఆర్ స్టేడియంలో జరిగిన తైక్వాండో పోటీల్లో భాగంగా అండర్-14 సబ్ జూనియర్ విభాగంలో 8వ తరగతి విద్యార్థిని బి. హర్షవర్ధని, అండర్-11 సబ్ జూనియర్ విభాగం లో బి. రమ్యశ్రీ 90 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి, స్వర్ణ పతకాలను కైవసం చేసుకు న్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు, డైరె క్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ, పీఈటీ రావిపాటి చంద్రమోహన్ పాల్గొన్నారు.

భారతీ సిమెంటుతో నాణ్యత, మన్నిక



మేస్త్రీకి బీమా బాండ్ అందజేస్తున్న సురేష్, భవానీశంకర్, షేక్ నజీర్‌బాషా

నెహ్రూనగర్: పటిష్ట భవన నిర్మాణాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన నాణ్యమైన సిమెంటును ఎంచుకోవాలని భారతీ సిమెంట్స్ అసి స్టెంట్ మేనేజర్ కోలా సురేష్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎస్. భవానీశంకర్ సూచించారు. పొన్నూరు రోడ్డులో జైన్స్ ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో బుధ వారం భారతీ సిమెంట్స్ కార్పొరేషన్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ మేస్త్రీలు, కారి్మకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరి జ్ఞానంతో భారతీ సిమెంటు తయారవుతోందని, దీనికి నాణ్యమైన ముడి పదార్థాల్ని కంపెనీ ఎంచు కుంటోందని తెలిపారు. భారతీ సిమెంట్ వినియో గించిన కాంక్రీట్‌తో వేసిన స్లాబ్‌లను ఏడు రోజుల అనంతరం తమ కంపెనీ ప్రతినిధులు వచ్చి నాణ్యత పరీక్ష చేస్తారని చెప్పారు. భారతీ సిమెంటు నాణ్యత, ప్రమాణాలు భవన నిర్మాణ యజమా నులు, మేస్త్రీలకు వివరిస్తారన్నారు. ఇందుకు సంబం ధించి డీలర్ ద్వారా వివరాలు తెలుసుకుని తమకు సమాచారం అందిస్తే సరిపోతుందని తెలిపారు. అనంతరం మేస్త్రీల సందేహాల్ని నివృత్తి చేశారు. సద స్సుకు హాజరైన మేస్త్రీలు, కార్మికులకు రూ. లక్ష చొప్పున ఉచిత బీమా సదుపాయం కల్పిస్తూ బాం డ్లు అందజేశారు. కార్యక్రమంలో జైన్స్ ఎంటర్ ప్రైజెస్ ప్రొప్రైటర్ షేక్ నజీర్‌బాషా పాల్గొన్నారు.

కిట్స్‌లో ఫిట్ ఇండియా స్వచ్ఛతా రన్



స్వచ్ఛతా రన్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రత్తిపాడు: స్థానిక వింజనంపాడులోని కేకేఆర్ అం డ్ కేఎస్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కిట్స్ కళాశాల)లో బుధవారం ఫిట్ ఇం డియా స్వచ్ఛతా రన్ 4.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్, యూజీసీ ఆదేశాల మేరకు స్థానిక కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులతో కలిసి ఐదు కిలోమీటర్లు వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా కళా శాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ వాకింగ్ అనేది మన దినచర్యలో భాగంగా ఉండా లన్నారు. నడక మన ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. కార్యక్ర మంలో కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరి బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.చంద్రారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుడి ఇంటిపై దాడి చేసిన ఆరుగురిపై కేసు నమోదు

పెదకాకాని: వైఎస్సార్ సీపీ వార్డు సభ్యుని ఇంటిపై టీడీపీ వర్గీయులు దాడి చేసిన ఘటనలో ఆరు గురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలి పారు. పెదకాకాని మండలం తక్కెళ్ళపాడులో వినా యక చవితి పురస్కరించుకుని నిమజ్జనం సంద ర్భంగా డీజే పాటలు పెట్టే క్రమంలో వివాదం జరి గిన సంగతి విదితమే. అప్పటి నుంచి టీడీపీకి చెం దిన వారు అసభ్య పదజాలంతో మాట్లాడుతూ ఒక పథకం ప్రకారం రెచ్చగొడుతున్నారు. సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీ వార్డు మెంబరు కగ్గా శివయ్య ఇంట్లో లేని సమయం చూసి ఒక్కసారిగా టీడీపీ వర్గీయులు ఇంటిపై పడి భార్య, ఇద్దరు పిల్లలను కొట్టి గాయపరచారు. బాధితురాలు కగ్గా సుధారాణి ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుధవారం సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు.

చంద్రబాబును జైల్లో వీఐపీ ఖైదీగానే చూస్తున్నారు

మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే గిరిధర్



గుంటూరు ఎడ్యుకేషన్: రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబుకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తోందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. బుధవారం జెడ్పీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ మనోహర్ నాయుడు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలసి మీడియాతో మాట్లా డారు. నెల రోజులుగా జైల్లో ఉన్న చంద్ర బాబును వీఐపీ ఖైదీగా పరిగణించిన ప్రభుత్వం కోర్టు ఆదేశాల మేరకు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తోందని చెప్పారు. జైలుకు వెళ్లినప్పటి నుంచి చంద్రబాబుకు కుటుంబ సభ్యులే ఇంటి నుంచే భోజనం తెస్తున్నారన్నారు. జైల్లో చంద్రబాబు డీ హైడ్రేషన్‌కు గురయ్యారని, ఫ్యాన్లు పని చేయడం లేదని టీడీపీ నేతలు సాగిస్తున్న తప్పుడు ప్రచారాన్ని కొట్టిపారేశారు. టీడీపీ నేతలు గోడలు దూకి జైల్లోకి వెళ్లారా ? అని ప్రశ్నించారు. స్కిల్ స్కామ్ కేసులో అరెస్టు చేసిన సీఐడీ పక్కా ఆధారాలతో కోర్టులో నిరూ పించడంతో న్యాయస్థానం రిమాండ్‌కు తరలించిందన్నారు. చట్ట పరంగా అన్ని సదు పాయాలను కల్పిస్తున్న నేపథ్యంలో బాబు భద్రత గురించి టీడీపీ నేతలు ఆందోళన చెం దాల్సిన అవసరం లేదని తెలిపారు. నారా లోకే ష్‌ను సైతం సీఐడీ అధికారులు విచారించిన సమయంలో సరైన సమాధానాలు చెప్పలేక నీళ్లు నమిలిన ఆయన, తనను అధికారులు ఇబ్బందులకు గురి చేశారని తప్పుడు ఆరోప ణలు చేస్తున్నారని ఖండించారు.

భరత్‌కు డాక్టరేట్ ప్రదానం



ఏఎన్‌యూ: కెమిస్ట్రీ విభాగ పరిశోధకుడు పి. భరత్‌కు యూనివ ర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. కిరణ్మయి తెలిపారు. ఆయన కెమిస్ట్రీ విభాగ పరిశోధనా పర్యవేక్షకులు ఆచార్య డి. రామచంద్రన్ పర్యవేక్షణలో 'ఐసోలేషన్ అండ్ క్వాంటిఫికేషన్ ఆఫ్ ఇంప్యూరిటీస్ ఇన్ స్పెసి ఫైడ్ డ్రగ్స్ బై ద డెవలప్‌మెంట్ ఆఫ్ క్రోమెటో గ్రాఫిక్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ మెథడ్స్' అనే అం శంపై పరిశోధన గ్రంథం సమర్పించినట్లు పేర్కొన్నారు.

చిట్టీల పేరుతో టోకరా

పోలీసులను ఆశ్రయించిన బాధితులు

పెదకాకాని: చిట్టీల పేరుతో సభ్యులకు టోకరా పెట్టడంతో బాధితులు పోలీసులను ఆశ్రయిం చారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామా నికి చెందిన కామినేని శ్రీనివాసరావు, భార్య మాధవి గత కొంతకాలంగా ఎటువంటి అను మతులు లేకుండా చిట్టీలు నిర్వహిస్తున్నారు. వారిని నమ్మి సుమారు 70 మంది సభ్యులు దాదాపు కోటి రూపాయల వరకూ చీటీలు వేశారు. పాడిన వారికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడంతో పరిస్థితిని గుర్తించి గత సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ కార్యా లయంలో జరిగిన ఫిర్యాదుల దినోత్సవంలో ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధితులు పెదకాకాని పోలీసుస్టేష న్‌కు చేరుకున్నారు. చిట్టీలు వేసి రూ.8 లక్షల వరకూ మోసపోయామని, విచారించి న్యాయం చేయాలని, చిట్టీ నిర్వాహకుల బాధి తులు 70 మంది వరకూ ఉంటారని గ్రామానికి చెందిన పాలిశెట్టి లక్ష్మీనరసమ్మ బుధవారం ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కామినేని మాధవి, భర్త శ్రీనివాసరావు లపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

గుంటూరు ఈస్ట్: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన సంఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. సాయిబా బానగర్‌లోని ఓ వృద్ధాశ్రమంలో ఉండే బి.శ్రీని వాస్ (62) మంగళవారం కళ్లు తిరిగి కిందప డడంతో తలకు తీవ్ర గాయమైంది. నిర్వాహ కులు జీజీహెచ్‌కు తరలించారు. శ్రీనివాస్ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెం దాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలిం చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లో చోరీ

పట్నంబజారు: ఇంట్లో చోరీపై కేసు నమోదైంది. పాత గుంటూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జియావుద్దీన్‌నగర్‌లో నివసించే రాయ స్వాతి కుటుంబ సభ్యులు ఈనెల 10న రాత్రి తలుపు తీసి ఇంట్లో నిద్రించారు. గుర్తు తెలియని వ్యక్తులు లోపలకు ప్రవేశించి 16 గ్రాముల బంగారం, రూ. 20వేలు చోరీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

పొన్నూరు: పొన్నూరు పట్టణానికి చెందిన ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ షేక్ అల్తాఫ్ హుస్సేన్ తెలి పారు. సిద్ధి వినాయక నగర్‌కు చెందిన 11 సంవత్సరాల విద్యార్థిని తన పెదనాన్న వద్ద ఉండి పట్టణంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తుంది. ఆమెపై తన ఇంటి సమీపంలోనే నివాసం ఉంటున్న 50 ఏళ్ల వ్యక్తి లైంగిక దాడికి పాల్ప డ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. నిందితుడు కోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆడపిల్లలపై చులకన భావం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎ.వి.కె.సుజాత

లక్ష్మీపురం: దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతోందని గొప్పలు చెప్పుకుంటున్నా ఆడపిల్లలపై ఇంకా చులకన భావం, వివక్ష కొనసాగుతుండటం సరైనది కాదని రచయిత్రి, మహిళా సమస్యల విశ్లేష కురాలు ఎ.వి.కె.సుజాత తెలిపారు. అరండల్‌పే టలోని అవగాహన సంస్థ కార్యాలయంలో బుధవారం కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వ హించారు. సుజాత మాట్లాడుతూ బూజు పట్టిన భావజాలం ఇంకా మన భారతీయుల్ని వదల్లేదని, అందుకే ఆడపిల్లల్ని తక్కువగా చూడటం వారిపై అత్యాచారాలకు పాల్పడటం జరుగుతోందని తెలి పారు. ఇంటి నుంచి బడికో, బయటికో వెళ్లిన బాలిక క్షేమంగా ఇంటికి తిరిగి వస్తుందన్న నమ్మకం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్భయ, అభయ, దిశలాంటి చట్టాలు వచ్చిన తరు వాత కూడా అత్యాచార ఘటనలు లేకుండా ఒక్కరో జైనా గడిచింది లేదని తెలిపారు. విశ్రాంత అధ్యాప కురాలు జయశ్రీ , సంస్థ కార్యదర్శి కొండా శివరా మిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆడ పిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రపంచానికి తెలి యజేయడంతో పాటు సమాజం పోకడలపై బాలి కలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏటా అక్టో బర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని అనేక దేశాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. అనం తరం సంస్థ సభ్యులు, విశ్రాంత ప్రిన్సిపల్ అజయ్, రాజ్యలక్ష్మి, మాధవి ప్రసంగించారు.

ఉచితంగా తోపుడు బండ్లు, కుట్టు మిషన్ల పంపిణీ



తోపుడు బండిని అందజేస్తున్న రహమాన్, గోతాల స్వామి, కోవిడ్ ఫైటర్స్ ట్రస్టు సభ్యులు

గుంటూరు మెడికల్: గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కోబాల్డ్‌పేటలో స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జియావుర్ రహమాన్, గోతాల స్వామి, డాక్టర్ షమసుల్తానా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్టు కోవిడ్ సమ యంలో చేసిన సేవల్ని ప్రతి ఒక్కరూ జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని తెలిపారు. సొంత కుటుం బ సభ్యులే కోవిడ్ బాధితుల వద్దకు వెళ్లలేని పరి స్థితుల్లో ట్రస్టు సభ్యులు వారి సొంత వాహనాల్లో మృతి చెందిన వారిని తరలించి అంత్యక్రియలు చేసి ఎంతో పుణ్యం చేసుకున్నారని చెప్పారు. గుం టూరు జీజీహెచ్ వద్ద ప్రతిరోజూ ఉచితంగా భో జనం వడ్డిస్తూ అన్నదాతలుగా గుర్తింపు పొం దారని తెలిపారు. సొంత వృత్తులు చేసుకుంటూ తమకు వచ్చిన ఆదాయంతో కొంత సేవా కార్యక్ర మాలు కేటాయిస్తూ, దాతల సహాయంతో విస్తృ తంగా కోవిడ్ ట్రస్టు చేస్తున్న సేవలు అందరికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామి కవేత్త బొమ్మిడాల కృష్ణమూర్తి ఆర్థిక సాయంతో నిరుపేదలైన వారికి స్వయం ఉపాధి చేసుకునేం దుకు కుట్టు మిషిన్, తోపుడు బండ్లు, బడ్డీ కొట్టు అందజేశామని ట్రస్టు నిర్వాహకుడు పఠాన్ అల్లాబక్షు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కీళ్ల నొప్పుల బాధితులందరికీ ఆపరేషన్ అవసరం లేదు

- డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి
- నేడు ఉచిత వైద్య శిబిరం



గుంటూరు మెడికల్: కీళ్ల నొప్పులతో బాధపడుతున్న అందరికీ ఆపరేషన్లు చేయాల్సిన పని ఉండదని, కేవలం ఐదు నుంచి పది శాతం మందికి మాత్రమే అవసరమవుతాయని సీనియర్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్, సాయిభాస్కర్ మల్టీస్పెషాలిటీ హాస్పి టల్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తెలి పారు. అరండల్‌పేటలోని హాస్పిటల్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. వరల్డ్ ఆర్థరైటిస్ డే సందర్భంగా గురువారం గుంటూరులో మెగా ఉచిత వైద్య శిబిరం, అవగా హన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్థ రైటిస్ మొదటి దశలో ఉన్న సమస్యల్ని ఫిజియోథెరపీతో నియంత్రణలో పెట్టవచ్చని తెలిపారు. రెండో దశలో వచ్చే సమస్యల్ని వైద్యుల సలహాలు పాటిస్తూ కొన్ని రకాల మందులు, జాయింట్స్‌లో ఇంజెక్షన్లు చేయిం చుకుంటూ నియంత్రణలో పెట్టవచ్చని సూచిం చారు. మూడో దశలో మాత్రమే కీళ్ల మార్పిడి ఆప రేషన్ (జాయింట్ రీప్లేస్‌మెంట్) తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. మోకీళ్ల సమస్యలు రాకుండా క్రమబద్ధమైన వ్యాయామం చేస్తూ బరువును నియంత్రణలో పెట్టుకోవాలని, సమీకృత ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు.

స్టాంపులు, నాణేల సేకరణను అభిరుచిగా మలచుకోవాలి

తపాలా శాఖ సూపరింటెండెంట్ యలమందయ్య



ప్రదర్శన తిలకిస్తున్న యలమందయ్య, కృష్ణప్రసాద్, రథినీచౌదరి

గుంటూరు ఎడ్యుకేషన్: స్టాంపులు, నాణేల సేక రణను విద్యార్థులు అభిరుచిగా మలచుకోవాలని తపాలా శాఖ సూపరింటెండెంట్ యు.యలమం దయ్య సూచించారు. జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేవీఎల్పీ పబ్లిక్ స్కూల్లో బుధవారం జాతీయ తపాలా దినోత్సవం సందర్భంగా స్టాంపులు, నాణేల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న యలమందయ్య మాట్లాడుతూ స్టాంపుల సేకరణ అనేది కింగ్ ఆఫ్ హాబిట్ వంటిదని తెలిపారు. స్టాంపుల సేకరణతో విద్యార్థుల్లో విజ్ఞానం అభివృద్ధి చెందడంతో పాటు చరిత్ర, భౌగోళిక విషయాలు, వివిధ దేశాల గొప్పదనం తెలుస్తాయని తెలిపారు. ఏపీ ఫిలాటి టిక్ సొసైటీ కార్యదర్శి ఎం. ప్రసాద్ మాట్లాడుతూ తపాలాశాఖ ప్రజలకు అందిస్తున్న సేవల్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. స్టాం పులు సేకరణ అనేది ఒక సృజనాత్మక కళ అని వివ రించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.కృ ష్ణప్రసాద్ మాట్లాడుతూ స్టాంపుల సేకరణ విద్యార్థు ల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకువెళుతుందని తెలి పారు. ఈ సందర్భంగా ప్రదర్శనను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వై. రథినీచౌదరి, ఏవో కె. వెం కట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధి పథకాలు రూపొందించాలి

నెహ్రూనగర్ : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా దళి తులు, ఆదివాసీల అభ్యున్నతికి ప్రత్యేక సం క్షేమ, అభివృద్ధి పథకాలు రూపొందించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల పునాదిగా దళిత ఆదివాసీ మేనిఫెస్టో- 2024ను రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంబే డ్కర్ భవన్‌లో బుధవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత, ఆదివాసీ మేనిఫెస్టోపై గుంటూరు జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ మేనిఫెస్టోను అన్ని రాజకీయ పార్టీలకు అందజేసి వాటిని అమలు పరిచే దిశగా చర్యలు తీసుకోవాలని కోరునున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్‌కుమార్, మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్, వివిధ సంఘాల నాయకులు కొండపల్లి సాల్మన్‌పాల్, అనిల్, చంద్రానాయక్, మల్లెల చిన్నప్ప పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

గుంటూరు ఈస్ట్: గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిపై నగరంపాలెం పోలలలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనివాసరావుపేటకు చెం దిన సుంకర వంశీకృష్ణ గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం దాడి చేశారు. వంశీకృష్ణను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అతని వద్ద నుంచి 140 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.